

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 29 సెప్టెంబర్ 2025



మోహినీ అలంకారంలో శ్రీవారు..



వైభవంగా శ్రీవారి గరుడసేవ

8..లో





NATIONAL SANSKRIT UNIVERSITY, TIRUPATI

– A Centre of Excellence for Sanskrit and Traditional Sciences –


1. Online Certificate Courses

The Center for Distance and Online Education (CDOE) will shortly commence its Online Certificate Courses. This opportunity is open to all members of the public, with no upper age limit. Individuals aged 13 years and above are eligible for admission. For details, Contact the CDOE office at 9440626562 or visit www.nsktu.ac.in.



2. Consultancy Services

The University offers expert consultancy in Yoga, Jyotisha, Vaastu, Aagama, and Pourohityam daily from 5:30 PM to 7:00 PM on all working days. The public is cordially invited.For specifics, please contact the Concerned Departments.



Happy Vijaya Dasami

3. Publications

The University's Publication Section offers "Sanskrit and Science Books" and "Sanskrit Sastra Learning Books" for sale to the public from 9:00 AM to 6:00 PM.Enquire with the Research and Publication Section.

4. Bharatiya Vigyan Sammelan-2025

We are proud to host the prestigious Bharatiya Vigyan Sammelan from 26th to 29th December 2025. Registrations for the four-day conference are currently open.

[QR CODE] Scan for Info & Registration
WhatsApp: +91 9440328919



Prof. G.S.R KRISHNA MURTY
Vice - Chancellor



For more details contact:
www.nsktu.ac.in, email:academics@nsktu.org; Cell:7382595500, 7382585500.
For technical support: email: techsupport@nsktu.org, Cell: 9440626555.


# వైభవంగా శ్రీవారి గరుడసేవ

తిరుమాడ వీధుల్లో మార్మోగిన భక్తజనసందోహం



## నిఘా నీడలో.. గరుడోత్సవం

అంతా తానై పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



- పోలీసు హెల్ప్‌లైన్‌కు విశేష స్పందన
- క్షణక్షణం సిబ్బందిని అప్రమత్తం చేసిన సీవీఎస్ఓ

**తిరుమల క్రైమ్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

దేవదేవుని గరుడోత్సవ మహా యజ్ఞం అంగ రంగ వైభవంగా జరిగింది. పోలీస్ వ్యవస్థ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు లేకుండా దిగ్విజయంగా పూర్తి చేశారు. నిఘా నీడలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో అనుక్షణం నిఘా వ్యవస్థను పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఇందులో భాగంగా టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ అనుక్షణం ఇబ్బందిని అప్రమత్తం చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కంటికి రెప్పల పర్యవేక్షించారు. గత ఐదు రోజులుగా శ్రీవారి బ్రహ్మోత్సవాలను పోలీసు వ్యవస్థ ఐకమత్యంతో భక్తులకు అండగా నిలుస్తూ సహాయ

మిగతా 3లో..

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## సీఎంకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు





**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధితో ఆర్థిక సాయం కొరకు అభ్యర్థించిన వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు శాసనసభ్యులు బొడ్డుల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ స్వయంగా లబ్ధిదారులు ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో 11,33,688. రూపాయలు చెక్కులు 18 మంది లబ్ధిదారులకు చెక్కులు బొజ్జల బృందమ్మ పంపిణీ చేశారు. తిరుమల ఆచారి -కొండమిట్ట 30,700. నాగమణి పో లీస్ క్వార్టర్స్ 50,675. ఆనంద శేఖర్ -శ్రీరామ్ నాగర్ కాలనీ 43,014. సయ్యద్ ఇనయ తుళ్ళ సినిమా స్ట్రీట్ 70,300. వి. రవీంద్ర బాబు -శ్రీరామ్ నగర్ కాలనీ 1,24,076. రత్నకుమారి తెలుగు గంగ కాలనీ 41,112. వంకాయల సిద్దులయ్య సినిమా స్ట్రెట్ 4,41,395. మోహన్ రావు -భాస్కర్ పేట 45,350. అరుణ -సినిమా స్ట్రీట్ 40,013. వి. ముని శేఖర్ పోలీస్ క్వార్టర్స్ 86,798. నందిని తెలుగు గంగా కాలనీ కాలనీ 46,746. నవీన్ తెలుగు గంగ కాలనీ -40,734. వి. నిఖిలేశ్వర్ -సినిమా స్ట్రీట్ 29,173. భారతి దేవి జయరాం రావు స్ట్రీట్ 62,500. విమలమ్మ ఎం ఎం వాడ 1,15, 604. రాంబాబు వాటర్ వర్క్స్ కాలనీ 82, 491.శ్రీనివాసులు శ్రీరామ్ నగర్ కాలనీ 48, 877. షైక్ మామూలాజన్ ఇరిగేషన్ క్వార్టర్స్ 1,31,128. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్చార్జులు పేట బాలాజీ, గాదిపాకల గోపీ నాథ్, షకీరాలి, అస్మత్, ఖాదర్బాషా, షఫీ, సిఎస్ మస్తాన్ ,హిమత్ ,రాంబాబు, బాబు, రామ్మూర్తి ,ఢిల్లీబాబు, రాకేష్, వివేక్ ,వెంకటేష్ చౌదరి ,వంకాయల సిద్దులయ్య, సుమతమ్మ, మీర్జాబా బురెడ్డి, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం, శివకుమార్, అనూష, సునీత, డివి నారాయణ, దుర్గా, విన య్, హేమంత్ కుమార్, గుర్రపు శెట్టి, అనితమ్మ ,మురళి, ఎమ్మెస్‌రెడ్డి, మల్లీశ్వరమ్మ, గుత్తా విజయ్‌కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారికి మకర తోరణం విరాళం



కార్వేటినగరం (మేజర్ న్యూస్): కార్వేటినగరం మేజర్ పంచాయతీ రాజ బంధువుల వీధిలో వెలసిన రాజరాజేశ్వరి అమ్మవారికి బెంగళూరు చెందిన మకర తోరణాన్ని బహుకరణ చేసిన వారు మాధవ రాజు గోపిరాజు నాగరాజు విజయ్ రాజు రాజు హరి రాజు వారి కుటుంబ సభ్యులు అందజేశారు. అనంతరం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం ఆలయం వద్ద దాదాపు 500 మంది పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికి ఆలయం వద్ద హరికథ కాలక్షేపాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



## శ్రీ మహా చండిదేవిగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారండిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ దేవి ఏడవరోజు శ్రీ మహా చండి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదే రీతిలో జిటికండిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్నశ్రీ మూలస్థానమ్మ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవరోజు శ్రీ మహా చండి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## మధుర మీనాక్షిదేవిగా శ్రీచౌడేశ్వరిదేవి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** విజయదశమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం శక్తిరూపిణి శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి అలంకరణలో శ్రీ చౌడేశ్వరి దేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో వేద పారాయణం వేదిక అర్చన అభిషేకము నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ఉషశ్రీ దంపతులు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆదిత్య హృదయ హెూమము, ఆదిత్య నామావళి నిర్వహించారు అనంతరం అమ్మవారి మూలవిరాట్ కు పంచ తీర్థాలు పంచగవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని సహస్రభూషణ అలంకరణలతో మధురలో వెలసిన శ్రీ సుందరేశ్వర స్వామి సతీమణి శ్రీ మధుర మీనాక్షి రూపంలో అలంకరించి మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలలో పాల్గొన్న భక్తులకు ఎన్విఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి సభ్యుల సారథ్యంలో అన్నదానం నిర్వహించబడింది. సాయంత్రం ఎన్విఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్విఆర్ వేదిక వద్ద ఈటీవీ జబర్దస్త్ టీం వినోదిని సభ్యులచే వినోదాత్మకమైన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. టీం సభ్యులు శాంత కుమార్, సునామి సుధాకర్, నెమలి రాజు మొదలైన వారిచే పలు స్కిట్లు ప్రదర్శించబడ్డాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళా భక్తులు శ్రీ మధుర మీనాక్షి రూపంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమాలలో చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు చదల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## స్కౌట్ అండ్ గైడెన్స్ ఉద్యోగుల సమావేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** యూత్ హాస్టల్ హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యగుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ కమిషనర్ తుంగా శ్రీకాంత్, చెర్మన్ పుల్లూరు దయాకర్ ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు చేపట్టాల్సిన అంశాలు, బోధించాల్సిన నూతన అంశాలు, ధృవపత్రాల పంపిణీ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. సంస్థ అభివృద్ధి కోసం స్కౌట్స్ డిస్ట్రిక్ ఆఫీసర్స్ మాస్టర్స్ అండ్ గైడ్స్ సలహాలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ సమావేశంలో సభ్యులు సుమంత్, మధు, నాజ్మా శ్రీకాంత్, దివ్య, రహంతుల్లా, నాగచంద్ర, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలకు ల్యాబ్ టాప్‌లు వితరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సంజయ్ గాంధీ కాలనీలోని మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలకు తేజో సూర్య ఛారిటబుల్ ఫౌండేషన్ వారు ల్యాబ్ టాప్ లు బహుకరించారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ అధినేత డాక్టర్ జిడ్డు సూర్య సుబ్రమణ్యం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో తాము సహరిస్తామని తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో పిల్లలకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించేందుకు ల్యాప్టాప్స్ అందించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి శనివారం గర్ల్స్ చైల్డ్ ఆరోగ్య పరిరక్షణపై గంట పాటు అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం మునిశారద, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సమాజాన్ని మార్చింది జాషువా సాహిత్యమే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తెలుగు కవిత్వంతో సమాజంలో మార్పు తెచ్చి, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చిన మహాకవి, సమాజ సంస్కర్త గురం జాషువా అని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మౌంటరింగ్ కమిటీ మాజీ సభ్యులు రాపూరి ప్రసాద్ బాబు కొనియాడారు. గురవ్ర జాషువా 130వ జయంతిని ఆదివారం గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు జాషువా చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఆయన ఆలోచనలు నేటికీ ప్రేరణనిస్తూనే ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిగ జనసైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు సుధాకర్ మాదిగ, జోరేపల్లి కాటయ్య, ప్రభు, అర్జున్, నరేష్ పాల్గొన్నారు.

## విజయోత్సవ సభకు ఆరణికి ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నారాయణ డీఎస్సీ విద్యార్థుల విజయోత్సవ సభకు హాజరుకావాలని ఎమ్మెల్యే ఆరణిను కోచింగ్ సెంటర్ డైరెక్టర్ నారాయణ ఆహ్వానించారు. డీఎస్సీ-2025లోనారాయణ డీఎస్సీ విద్యార్థులు విజయం సాధించి ఉద్యోగాలు పొందారు. ఉద్యోగం పోయిన ఉద్యోగం పొందిన విద్యార్థులను అభినందిస్తూ సోమవారం ఏర్పాటు చేస్తున్న విజయోత్సవ సభకు ఏర్పాటు చేశారు. ఈ విజయోత్సవ సభకు అతిథిగా రావాలని ఆదివారం నారాయణ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యాక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, బిసి సంఘం నాయకులు వడ్ల జగదీష్, రఘునాథ్ సింగ్, నాగార్జున రావు, సతీష్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే డా.థామస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- ఐవీఎఫ్ వైద్యం చేయించుకునే తల్లిదండ్రులకు సిఎం ఆర్ఎఫ్ ద్వారా సహకారం
- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని శ్రీ ప్రియ నర్సింగ్ హెూమ్‌లో జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా బిడ్డలు లేని తల్లిదండ్రులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సిఫ్ సి సెంటర్ ను తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,ఎమ్మెల్యే గవర్నమెంట్ విప్ థామస్‌తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో బిడ్డలు లేని తల్లిదండ్రుల ఇబ్బందులు ప్రతి ఒక్కరికి తెలుసు. జనాభా పెరుగుదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని చెప్పారని,ఇందులో భాగంగా ఐవీఎఫ్ వైద్యం చేయించుకునే తల్లిదండ్రులకు సిఎం ఆర్ఎఫ్ ద్వారా సహకారాన్ని అందించనున్నట్లు ప్రజలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రియా నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కుప్పం మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, ఏపీ ఇండస్ట్రియల్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, మైనారిటీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్ ,కౌన్సిలర్ సోమశేఖర్ , తిరుపతి గంగమ్మ గుడి మాజీ చైర్మన్ ఆర్ఆర్ రవి, కడ అడ్వైసరీ కమిటీ మెంబర్ రామచంద్ర, మాజీ వార్డు మెంబర్ నాను మరియు తెలుగుదేశం నాయకులు ప్రియా నర్సింగ్ హెూమ్ సిబ్బంది మరియు డాక్టర్లు పాల్గొన్నారు.

# క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

## - అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసమూర్తి, సతీష్‌యాదవ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్(సిడిసిఏ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన ఎన్నికలకు ఎన్నికల అధికారిగా సీనియర్ అడ్వకేట్ రాజేష్ బాబు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన నూతన కమిటీని ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా టి.శ్రీనివాసమూర్తి, సెక్రటరీగా మందపాటి సతీష్ యాదవ్, ట్రెజరర్ గా సీ.జే శివప్రసాద్ ఎంపికైనట్లు తెలిపారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ గా శ్రీధర్ కుమార్, జాయింట్ సెక్రటరీగా కోలాహరి ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వై.మురళి యాదవ్, ఎస్.రవి, డి.వెంకట్ రమణ, డి.దివాకర్, సి.గిరి ప్రకాష్, జి.దివాకర్, బి.రాజేంద్ర, ప్రసాద్ శర్మ, జే.మార్కండేయులు, కే.ప్రకాష్ నాయుడు, ఎస్.ఖాదర్ బాషా, పీ.కే.సత్యశ్రీనివాసన్ ఎందుకైనట్లు వెల్లడించారు. అనంతరం ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసమూర్తి, సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)జాయింట్ సెక్రటరీ, పూర్వపు సిడిసిఏ అధ్యక్షులు విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) ఉమ్మడి చిత్తూరు జిల్లాలలో క్రికెట్ ను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. జిల్లా క్రికెట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని ఫార్మాట్ లలో జిల్లా జట్లు విజేతలగా నిలవడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో క్రికెట్ ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతిభ ఉన్న క్రికెట్ క్రీడాకారులకు ఉన్నత భవిష్యత్తు అందించడమే ధ్యేయంగా ముందుకు వెళతామని పేర్కొన్నారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నప్పటికీ సరైన క్రీడా మైదానం లేక ఇబ్బంది పడుతున్నారు. గత కమిటీ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించడమే కాక జిల్లాలో క్రీడా మైదానాల ఏర్పాటుకు అన్ని విధాల కృషి చేస్తామని తెలుపడం జరిగిందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ తో మాట్లాడి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# కొట్టే సాయి ప్రసాద్‌కి బలిజ సంఘం ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీ కృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు సంఘం అధ్యక్షులు, పట్టణ ప్రముఖుడు ఉప్పు కృష్ణయ్య అధ్వర్యంలో కోట్టే సాయికి ఘనముగా సన్మానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఒక సామాన్య జనసైని కుడు నిరాడంబరుడు పెద్ద చిన్నలపై గౌరవం కలిగిన వాడు మహిళలపై అత్యంత గౌరవం కలిగినవాడు, దైవ భక్తి కలిగిన వాడు అటువంటి కొట్టే సాయికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తి ఈశ్వరునికి సేవ చేసుకునేభాగ్యం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవి రావడం పూర్వజన్మ సుకృతం మాకు చాలా చాలా సంతోషదాయకం అని తెలిపారు. ఈ సన్మానం కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బలిజ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యముగా కొట్టే సాయికి ఈ అవకాశం కల్పించిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సామాన్య కార్యకర్తలకు మీ వెంట నేను ఉన్నాను అని నిరూపించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శ్రీకాళహస్తి డైనమిక్ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

## నిఘా నీడలో గరుడోత్సవం

**మొదటిపేజీ తరువాయి**



సహకారాలు అందించారు. గరుడోత్సవాన్ని తిలకించేందుకు పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు తిరుమలకు విచ్చేశారు. నిండుకుండలా ఆలయ మడ వీధుల తుల తూగుతున్న నేపథ్యంలో భద్రతా చర్యలు అధికారులు పటిష్టంగా చేపట్టారు. ఇందులో ఎస్పీ స్థాయి అధికారితో పాటు 122 మంది ఉన్నత అధికారులు, 380 మంది సీఐ, ఎస్సై స్థాయి అధికారులు భద్రత ఏర్పాట్లను పరిరక్షించారు. వీరితోపాటు టిటిడి విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సుమారు 11000 మంది పాల్గొని భక్తులకు భద్రత కల్పించారు. చిన్నపిల్లలు, ఉర్ధులకు పోలీసులు అండగా నిలబడి సేవలు అందించారు. ఈ దృశ్యాలను చూసిన భక్తులు పోలీస్ అధికారులను అభినందించారు.

## ఏళ్లయినా పూర్తవక.. అవస్థలు తప్పక..



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిథిలావస్థలో ఉండడంతో సిబ్బంది ఇబ్బంది పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ఉన్న భానుపై పెచ్చులు ఓడపోయి వర్షం పడే సమయంలో కారుతుంది గోడలకు అప్పుడప్పుడు కరెంట్ షాక్ కొడుతుంది సిబ్బంది వాపోయారు. భవనం బయట వైపు పూర్తి గా దెబ్బతింది దుర్వాసన వస్తున్నడంతో పాటు గోడల వెంట మొక్కలు మొలిచాయి. దీని స్థానంలో కొత్తగా నిర్మిస్తున్న భవనం 2022 నుంచి కడుతూనే ఉన్నారు. ఇప్పటికి పనులు నత్తనడకన సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలకే గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ భవన నిర్మాణాన్ని పూజ చేయాలని గుత్తేదారులకు మరియు సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరాలు అడగ్గా పనులు మూడు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ నత్తనడకన సాగుతోంది, ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు స్పందించి భవనం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# డిపిఎం ఎ.షణ్ముగంకు ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఏరువాక ఫౌండేషన్ వారు నిర్వహించిన ఏరువాక కిసాన్ మహోత్సవం -2025 కార్యక్రమం గుంటూరులోని కేఎల్ యూనివర్సిటీలో సెప్టెంబర్ 26, 27 తేదీలలో రెండు రోజుల పాటు ఎగ్జిబిషన్, చర్చావేదిక సెమినార్ల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ రంగాల విభాగాల్లో ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని ప్రోత్సహించేందుకు ఏరువాక ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం వ్యవసాయ వార్షిక అవార్డులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వివిధ అంశాలపై ప్రతిభలను ప్రోత్సహించే విధంగా అవార్డులు అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఏరువాక ఫౌండేషన్ వారు చేపడుతున్నటువంటి కార్యక్రమాలను వారు నిర్వహిస్తున్న మంచి కార్యక్రమాలను ఆయన వివరించారు. ఫౌండేషన్ వారు ప్రతిభావంతులైన సెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసి నిష్పక్షపాతంగా అవార్డులను ప్రకటిస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగానే 2024 వ్యవసాయ వార్షిక వార్డులు ఆంధ్రప్రదేశ్ విభాగంలో కొంతమందిని ఎంపిక చేసి ప్రకటించడం జరిగింది. రైతులు నూతన ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించే విధంగా జిల్లాను ముందంజలో నడిపిస్తునందున తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్టు మేనేజర్ ఎ.షణ్ముగం కి ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఏరువాక ఫౌండేషన్ కిసాన్ మహోత్సవం 2025 కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు , ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ అగ్రిమిషన్ శ్రీనివాస్ రెడ్డి, జి డి సి ఎం ఎస్ ఛైర్మెన్ హరిబాబు పెద్దల చేతులమీదుగా ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డును ఎ షణ్ముగం అందుకున్నారు. పలువురు అధికారులు డీపీఎంను అభినందించారు.



## ఘనంగా వాల్మీకి జయంతిని జరుపుదాం..
## టి.ఎమ్.బాబునాయుడు

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని వాల్మీకి సంఘ నాయకులందరూ ఆదివారం నాడు ఆత్మీయ సమావేశం నిర్వహించి వాల్మీకి జయంతి కార్యకలాపాల గురించి చర్చించినట్లు మాజీ మండల అధ్యక్షులు టిఎం బాబు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా వాల్మీకి జయంతి ఎంతో వేడుకగా జరుపుకుంటామని ఈ సంవత్సరం మరింత ఉత్సాహంగా మరింత ఘనంగా నిర్వహించాలని ఉద్దేశంతో నియోజకవర్గంలోని వాల్మీకి సంఘం నాయకులతో ఒక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి వాల్మీకి జయంతి ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కూడా కలిసికట్టుగా ముందుకు వచ్చే వాల్మీకి మహర్షి ఆశీర్వాదాన్ని పొందాలని వారి జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరికి సూచించారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో రాజరాజేశ్వరి దేవి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన గ్రామదేవత శ్రీ బంగారం ఆలయం, ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం, పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలిసిన అంకాల పరమేశ్వరి ఆలయం, బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హను హనుమంతు లక్ష్మణ సీతా కోదండ రామస్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా మధు, రవి రెడ్డి, కీళ్లపూడి లలిత దేవారెడ్డి, మహా చండీ దేవి కృష్ణవేణి, ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో పీజిఆర్ఎస్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీ జి ఆర్ ఎస్) నిర్వహించబడనున్నది. ఈ వేదికను సోమవారం సెప్టెంబర్ 29వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కుప్పం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాజెక్టు డైరెక్టర్ కడ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస అధ్వర్యంలో అన్నదానం

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఆదివారం స్థానిక అలిపిరి పాదాల చెంత గరుడ సేవ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ఆద్వర్యంలో తిరుమల కు కాలినడకన వచ్చే సుమారు 1000 మంది యాత్రికులకు అన్నదానం మరియు ఆపిల్ పండ్లు వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ చైర్పర్సన్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసి ఆయన చేతుల మీదుగా అనంతనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవసేవయే మాధవసేవ అని, అన్నదా నానికి మించిన దానం లేదని భావించి లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ఆద్వర్యంలో యాత్రికులకు పలురకాల ఆహారం మరియు ఆపిల్ పండ్లు పంచిపెట్టడం ఆనందంగా ఉందని, ఆ కలి యుగదైవం ప్రజలందరిపై చల్లని చూపు కల్గిఉండాలని వేడు కుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సురేష్,ఉపాధ్యక్షురాలు శాంతి నాడార్, శేషాద్రి, జీవన్,విష్ణు,కాండ్ర విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మహా చండీగా దక్షిణ కాళికాదేవి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వయుజ శుద్ధ షష్టి ఆదివారం శ్రీకాళహస్తి మండలం వేడంలో వెలసిన దక్షిణ కాళికాదేవి అమ్మవారు మహా చండీ దేవిగా భక్తులకు అభయమిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కనకదుర్గ అమ్మవారు మహాచండీ దేవిగా అలంకృతులయ్యారు. ఆలయంలో అమ్మవారు వ్యాఘ్రాసుర మర్దినిగా ఉత్సవంలో ఊరేగారు. ముత్యాలమ్మ గుడి వీధిలో వెలసిన ముత్యాలమ్మకు ప్రత్యేక అలంకరణలు చేశారు. ఏడు గంగమ్మల ఆలయంలో అమ్మవారు కాళరాత్రి దేవిగా కనిపించారు. పొన్నాలమ్మ ఆలయంలో వెలసిన పొన్నాలమ్మ మీనాక్షి దేవిగా భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.









# మహా చండీగా అవతారం ఎత్తిన బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజున అమ్మవారిని మహాచండీగా అలంకరించారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారిని విశేష అభిషేకం అనంతరం మహా చండీ అలంకారంలో తీర్చిదిద్దారు. అనంతరం యాగశాలలో ఉదయదారుల ఆధ్వర్యంలో వివిధ హెూమా లునిర్వహించారు. ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఉభయదారులకు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమతో పాటు పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయ అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.



# ముక్కంటి సేవలో హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ గోపాలకృష్ణారావు ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మ వార్ల చిత్రపటం, శేష వస్త్రం, తీర్థప్రసాదాలు, వేదపండితుల ఆశీర్వచనం అందజేశారు.



# బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన పెద్దిరెడ్డి దంపతులు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా అమ్మవారిని ఆదివారం మహా చండీ అవతారంలో అలంకరించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన సతీమణి స్వర్ణలతమ్మలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఇవ్వ ఉప కమిషనర్ ఏకాంబరం పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం యాగశాలలో జరుగుతున్న హెూమాల నందు భాగస్వాములు చేసి పూర్ణాహుతి గావించారు. అనంతరం ఘనంగా సన్మానించి అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ దసరా మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకున్నామని అదేవిధంగా లోకం సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని గంగమ్మ ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప నాయకులు శ్రీనాథ రెడ్డి, అనిషారెడ్డి ,బోయకొండ మాజీ చైర్మన్ నాగరాజు రెడ్డి ,కొండవీటి నాగభూషణం, మాజీ ఎంపీపీలు కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ,రాష్ట్ర వైకాపా యోజన విభాగ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, చౌడేపల్లి పుంగనూరు వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# హంస వాహనంపై శ్రీమూలస్థాన ఎల్లమ్మ విహారం

### సరస్వతీ దేవిగా మూలస్థాన ఎల్లమ్మ సాక్షాత్కారం

### పురవీధుల్లో ఊరేగింపు

### కర్పూర నీరాజనాలు సమర్పించిన మహిళలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు హంస వాహనంపై సరస్వతి దేవిగా భక్తులకు అభయమిచ్చారు. చంద్రగిరికి చెందిన ఒంటె వంశస్తులు, పుత్తూరుకు చెందిన జయకృష్ణ ఉభయ దాతలుగా వ్యవహరించి హంస వాహనానికి కావాల్సిన వస్తు సామాగ్రిని సమకూర్చారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రధాన అర్చకులు అరుణ సూరి సహా అర్చక బృందంతో కలిసి విశేష పూజలు నిర్వహించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని ఆలయ అలంకార మండపానికి తీసుకువచ్చి సుగంధ ద్రవ్యాలతో శుభ్రపరిచి, పట్టు పీతంబరాలతో అలంకరించి, సరస్వతి దేవిగా హంస



వాహనంపై అధిష్టించారు. అమ్మవారు హంస వాహనంపై సరస్వతి దేవిగా అలంకరణతో అధిరోహించి భక్తులను కటాక్షించారు. అమ్మవారు హంస వాహనంపై చంద్రగిరి పురవీధుల్లో ఊరేగగా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ మమత, ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోపాల్ రెడ్డి, గోపీనాథ్, వెంకటముని, భారతి, మునిరత్నమ్మ, దుర్గ, పాపమ్మ, దేవి, యోగానంద, సప్ప పలువురు నాయకులు పాల్గొన్నారు.

**నేడు సింహ వాహనం....** చంద్రగిరి పట్టణం గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం సింహ వాహన సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వాహన సేవలో అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకరణతో భక్తులకు కటాక్షించనున్నారు.

### గరుడ వాహనంపై మిట్ట గంగమ్మ ఊరేగింపు

చంద్రగిరి ద్వారకా నగర్‌లో వెలసిన మిట్ట గంగమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు గరుడ వాహనంపై భక్తులకు అభయమించారు. ఆలయంలో అర్చకులు సుబ్బు స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహనంపై అధిష్టించి చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు. చంద్రగిరి ప్రజలు అమ్మవారికి కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఉభయ దాతలు భక్తులు పాల్గొన్నారు.



# వైభవోపేతం.. శ్రీకల్యాణ వెంకన్న గరుడోత్సవం

**గరుడుని అధిరోహించి భక్తులకు అనుగ్రహం**

**ఇస్కాన్ ఆలయం నుంచి పవిత్ర సారె సమర్పణ**

**గరుడ వాహన సేవకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** వేదపండితుల మంత్రాలు, భక్తుల గోవింద నామాలు, మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, దేవతా మూర్తుల కళా రూపాలతో తుమ్మలగుంట గ్రామం ఆధ్యాత్మికతను సంతరించుకుంది.

స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన గరుడోత్సవం వైభవోపేతంగా సాగింది. తిరుమలకు వెళ్లి శ్రీవారి గరుడోత్సవంను తిలకించలేని సుమారు 75 వేల మంది భక్తులు తుమ్మలగుంటకు చేరుకుని గరుడోత్సవాన్ని తిలకించారు. రాత్రి 7.30 గంటలకు బయలుదేరిన గరుడవాహనం అర్ధరాత్రి 12.30 గంటల వరకు సాగింది. తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తుమ్మలగుంటకు చేరుకోవడంతో వాహనాలను గ్రామంలోనికి రానీయకుండా పోలీసులు నిలుపుదలచేశారు. గ్రామ శివార్లలో ఏర్పాటు చేసిన పార్కింగ్‌లలో మాత్రమే వాహనాలను పార్క్ చేసేలా చర్యలు తీసుకున్నారు. పట్టువస్త్రాలు, స్వర్ణ ఆభరణాలు, విశేష పుష్పాల అలంకరణతో ముస్తాబైన కల్యాణ వేంకటేశ్వరుడు గరుడునిపై మలయప్ప స్వామిగా కొలువుదీరి భక్తులను కటాక్షించారు. వాహనసేవ ముందు కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గరుడవాహనం ముందు కాగడాలు భక్తులను ఆకర్షించాయి.

**చిరు జల్లులతో వరుణుడు స్వాగతం....** గరుడోత్సవం ప్రారంభానికి మూడు గంటల ముందు వరుణుడు పలకరించి వెళ్లాడు. అకస్మాత్తుగా వర్షం కురవడం, కొద్దిసేపటికే ఆగడంతో ఇదంతా స్వామి మహిమేనని భక్తులు గోవింద నామాలతో ప్రార్థించారు. వర్షం కురిసిన కొద్దిసేపటికే స్వామి వారికి సమర్పించే గరుడ మాల, మేల్‌చాట్ వస్త్రాలు ఆలయం వద్దకు చేరుకున్నాయి.

**శ్రీవారికి సారె సమర్పణ....** శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడసేవ ప్రారంభానికి ముందు ఇస్కాన్ ఆలయం నుంచి ఇస్కాన్ మందిరం ఉపాధ్యక్షులు రూపేశ్వర చైతన్య ప్రభుదాస్, కార్యదర్శి బలబద్ర ప్రభుల ఆధ్వర్యంలో పట్టువస్త్రాలను సమర్పించారు. ఇస్కాన్ ప్రతినిధులకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాదరంగా స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ తరువాత తిరుపతి రూరల్, రామచంద్రాపురం, చంద్రగిరి మండలాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీవారికి సారె సమర్పించారు. సుమారు వెయ్యి మందికిపైగా భక్తులు పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, పువ్వులు, పండ్లు తీసుకు వచ్చి స్వామి వారికి సమర్పించారు.





# భక్తజన కోటితో కిక్కిరిసిన తిరుమల



**గరుడోత్సవం.. వరుణమయం.. భక్తులకు తప్పని తిప్పలు..**

**తిరుమల మేజర్‌న్యూస్:** అఖిలాడ కోటి బ్రహ్మండ నాయకుడి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గరుడోత్సవ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఆదివారం స్వామివారి మాడవీధుల్లో నిర్వహించిన గరుడొత్సవాన్ని తిలకించేందుకు నాలుగు లక్షల మంది భక్తజనం తరలివచ్చారు. గోవింద నామస్మరణతో ఏడు కొండలు మార్మోగాయి. భూదేవి శ్రీదేవి సమేత గోవిందుడిని తిలకించిన భక్తులు తన్మయత్వంతో మునిగి ఉండగా ఒక్కసారిగా వరుణుడు వర్షించడంతో భక్తులకు ఇక్కట్లు తప్పలేదు. అయినప్పటికీ గోవిందని నామ స్మరణతో భక్తులు మాడవీధుల్లో వర్షానికి తడుస్తూనే భక్తితత్వాన్ని చాటుకున్నారు.

# పల్లకీపై మోహినీ అవతారంలో శ్రీకల్యాణ వెంకన్న

**గరుడోత్సవంకు పట్టువస్త్రాలు సమర్పణ**

**ఘనంగా నూతన గొడుగుల ఊరేగింపు**

**ఆకట్టుకున్న కళాకారులు, భజన బృందాలు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట కల్యాణ



వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వార్షి క బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఆది వారం ఉదయం స్వామివారు మోహినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పల్లకీపై మోహినీ అవతారం ధరించిన కల్యాణ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. స్వామి వారి రూపాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. దేవతలు, రాక్షసులు క్షీర సాగరం మథించి, అమృతం దక్కగా మాకు.. మాకని మథనపడేవేళ దుష్టుల్ని శిక్షించడానికి, శిష్టుల్ని రక్షించడానికి అతిలోకమోహనమైన కన్య రూపం ధరించి దేవతలకు అమృతప్రదానం చేసిన జగన్మోహరూపమే మోహినీ అవతారం. అలా స్వామి మోహిని అవతారంలో భక్తులను కనువిందు చేశారు. ఈ వాహనసేవలో ఉత్సవమూర్తి అయిన మలయప్పస్వామి మామూలుగా నిలబడే భంగిమంలో కాకుండా ఆసీనులై ఉంటారు. స్త్రీల ఆభరణాలతో స్వామిని అలంకరిస్తారు. పట్టుచీర, కిరీటంపైన రత్న ఖచితమైన సూర్యచంద్రసావేరి, నాసికకు ముక్కుపుడక, బులాకి, శంఖు, చక్రాల స్థానంలో రెండు వికసించిన కమలాలను అలంకరిస్తారు. ఇలా స్వామిని మోహినీ అవతారంలో చూసిన భక్తులు కర్పూర హారతులు పట్టి తమ మొక్కులు చెల్లించు కున్నారు. పల్లకీ ఉత్సవానికి తిరుపతి రూరల్ మండలం నుంచి దుర్గసముద్రం, కేసీపేట, చిగురువాడ, వేదాంతపురం, పాతకాల్వ, పైడిపల్లి, రామానుజపల్లికి చెందిన భక్తులు సారె తీసుకువచ్చి స్వామి వారికి సమర్పించారు.

**మేల్‌చాట్ పట్టువస్త్రాలు సమర్పణ...** బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన ఆదివారం రాత్రి స్వామి వారు గరుడవాహనంపై విహరించారు. ఈ గరుడవాహనంకు ఉదయం 11 గంటలకు పేరూరు గ్రామం నుంచి పట్టువస్త్రాలు, గజమాల తీసుకువచ్చి సమర్పించారు. అలాగే తుమ్మలగుంటకి చెందిన చెంచురెడ్డి కుటుంబీకులు మేల్‌చాట్ వస్త్రాలు, కొత్త గొడుగులను అందజేశారు. అంతకుముందు కొత్త గొడుగులను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం వద్ద అందజేశారు. ప్రతి ఏటా గరుడ సేవకు గొడుగులను అందించే చెంచురెడ్డి కుటంబీకులకు ఆలయ ధర్మకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాదరంగా ఆహ్వానం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**ఆకట్టుకున్న పుష్ప అలంకరణ...** గరుడోత్సవంను పురస్కరించుకుని ప్రధాన ఆలయంతో పాటు పరిసరాలు, గ్రామ దేవతలు పుష్పాలంకరణతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామి వారి గర్భాలయం సుంగద భరిత పరిమళాలను వెదజల్లే పుష్పాలతో అలంకరణ చేయడంతో భక్తులు స్వామిని దర్శించి భక్తితో పరవశించారు. అలాగే గరుడమాలను తయారు చేయడంలో మహిళలు ఉత్సాహ భరితంగా భాగస్వాములయ్యారు.





# శ్రీవారాహిదేవిగా గంగమ్మ దర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీవారాహిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, హెూమం, కుంకుమార్చన చేపట్టారు. అనంతరం శ్రీవారాహిదేవి అలంకరణలో అమ్మవారిని కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే కొత్త వీధిలోని శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీవారాహిమాత అలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మంగళం రోడ్డులోని బొంతాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు శ్రీభువనేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండికుర్తి నరసింహులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.





## మహాఛండీ అవతారంలో నైనేరమ్మ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం డిఎం పురం పంచాయతీ పరిధిలో ఉన్న పాత దేరాకండిగా గ్రామం సమీపంలో వెలసిన నైనేరమ్మ దేవస్థానం దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆదివారం మహాఛండీ అవతారంతో అమ్మవారి దర్శన మిస్తున్నారు. ఈకార్యక్రమానికి ఉభయదారులుగా వెంకటేశ్వర్లు జ్యోతి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్రా కేశవులు భారతీ దంపతులు గోపి భాస్కర్ వాసు లీలా కృష్ణ వెంకటేష్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. పూజానంతరం తీర్థప్రసాదాలు వినియోగం జరిగింది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## ముగిసిన ఎంట్రీ లెవెల్ శిక్షణ శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా సీనియర్ క్రికెటర్ల ఉపాధి కల్పనలో భాగంగా చిత్తూరు జిల్లా క్రికెట్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంట్రీ లెవెల్ అంపైర్స్, స్కోరర్స్ శిక్షణ శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని శిక్షణ పొందారు. ఈ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు త్వరలో పరీక్షలు నిర్వహించనున్నట్లు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఏసిఏ జాయింట్ సెక్రెటరీ విజయకుమార్(క్రికెట్ విజయ్) తెలిపారు. ఆయన మాట్లాడుతూ శిక్షణపొందిన క్రీడాకారులకు క్వాలిఫైడ్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరుజిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రవి, కోశాధికారి గిరిప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, సభ్యులు మురళి యాదవ్, కోలా హరిప్రసాద్, దివాకర్, రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, శివప్రసాద్, రమణ, ప్రకాష్, కోచ్‌లు సునీల్, క్వాలిఫైడ్ అంపైర్స్ సుదర్శన్, అన్సర్ ఖాన్, అకుల్ అన్నా,రామకృష్ణ, హషన్వావల్లి, కిరణ్, ఉదయ్, అకీబ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఐటిఐలో ఆరోగ్య శిబిరం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** పిఈఎస్ హాస్పిటల్ సహకారంతో శాంతిపురం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తుమ్మిసి రోడ్డు ప్రభుత్వ ఐటిఐ కళాశాల యందు ఆదివారం మెగా ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, శాంతిపురం మండల అధ్యక్షులు గజేంద్ర, ప్రధాన కార్యదర్శి పార్థసారథి, మంజునాథ్, కార్యదర్శులు, టిపి నాగేష్, కుమార్, వీరరాఘవ రెడ్డి, చంద్రప్ప జె.రమేష్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం పిఈఎస్ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ రత్న కుమార్, డాక్టర్ కమలేష్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ సునీత, డాక్టర్ శ్రావణి లక్ష్మి, డాక్టర్ విక్రమ్ సిబ్బంది వీఆర్వోలు వెంకటేష్ రమణ ప్రజలు పాల్గొన్నారు.



## శిక్షణకు టెండర్లు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని బీటెక్ చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణకు ఏపీ ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లకు ఈనెల 29 నుంచి ఆహ్వానిస్తున్నట్లు ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ బి.కిషోరి తెలిపారు. పూర్తి వివరాలు యూనివర్సిటీ వెబ్ సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయండి : ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు కలసి కట్టుగా పని చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.ఆదివారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మండల అధ్యక్షులు రాజ్ గోపాల్‌లు కంచర్ల శ్రీకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన వీరిని అభినందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ జుమ్ దాము, కౌన్సిలర్ ఎంఆర్ సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో విద్యారంగం బలోపేతం

### రియంబర్స్‌మెంట్‌కు మరో రూ.400 కోట్లు విడుదల

### మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో విద్యారంగం బలోపేతానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని మాజీ శాసన మండలి సభ్యులు మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పిజి రియంబర్స్మెంట్కు మరో 400 కోట్ల రూపాయలు విడుదల చేసిందన్నారు గత వైసిపి ప్రభుత్వం 4,000 కోట్ల బకాయిలు పెట్టిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే రూ.1200కోట్లు విడుదల చేసిందని, ఇప్పుడు మరో రూ.400కోట్లు విడుదల చేసిందన్నారు. ఇప్పటివరకు మొత్తం 1600 కోట్ల రూపాయలు విడుదల చేసిందని వివరించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ మెగా హిట్ అయిందని గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. అనంతరం అన్ని అవంతరాలను అధిగమించి ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విచారన్నారు. డీఎస్సీ తతంగం విజయవంతంగా పూర్తి చేశారని భారీ ఎత్తున ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో డీఎస్సీ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు పేర్కొన్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఇప్పటివరకు అన్ని డీఎస్సీల నిర్వహణ జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పాతిశ్రామిక ప్రగతితో ఉద్యోగ సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తా ఉందన్నారు.

## గుర్రం జాషువా జీవితం ఆదర్శనీయం

### రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంక్షేమఅభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** నవయుగ చక్రవర్తి తెలుగు సాహిత్యంలో అద్భుతమైన కథలను కవిత్వాన్ని పరిచయం చేసిన మహోన్నతుడు గుర్రం జాషువ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. ఆదివారం గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని కోదండరామస్వామి ఆలయ దక్షిణ మాడవీధిలో జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రుద్రకోటి సదాశివం పూలమాల వేసి అంజలి ఘటించారు. రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ గుర్రం జాషువా జీవితం ఆయనను రాటుదేలేలా చేసిందన్నారు. బాల్యం నుంచి అనేక అవమానాలను ఆటుపోట్లను ఎదుర్కొని జీవితాన్ని వడపోశారన్నారు. దీనికి తోడు ఆయన సాహిత్యంపై సాధించిన పట్టుతో సమాజానికి దిశా నిర్దేశం చేసే ఎన్నో అద్భుతమైన రచనలు చేశారన్నారు. ఆయన రచనలు సమాజం వాస్తవిక రూపాన్ని కళ్ళ ముందు ఉంచుతాయన్నారు. గుర్రం జాషువా అభ్యుదయ వాదని సమాజంలో వర్గ సంఘర్షణ, ఆర్థిక వ్యత్యాసాలు, దోపిడీ వర్గాలపై తిరుగుబాటు స్పష్టంగా కనిపిస్తాయన్నారు. అదే సమయంలో అణగారిన వర్గాల పట్ల సానుభూతి కనిపిస్తుందని సంఘసంస్కరణల ఆవశ్యకతను స్పష్టం చేస్తుందని, అంధ విశ్వాసాలు, మత విద్వేషాలపై గుర్రం జాషువా కొరడా ఝుళిపించారని అన్నారు. గబ్బిలం, బాపూజీ, కొత్త లోకం, ముంతాజ్ మహల్, పిరదౌసి, నా కథ, కాంతశీకుడు, ఆంధ్ర మాత, నేతాజీ కవిత ఖండికలు నేటి యువతరం తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకాలు అన్నారు. మహానుభావుల రచనలతో సమాజాన్ని అర్థం చేసుకోవడానికి సమస్యలను అధిగమించి ముందుకు సాగడానికి దోహదం చేస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, షాంబోలా హరినాథ్, కన్నె మడుగు మల్లికార్జున, చెర్లోపల్లి శంకర్, సుబ్రహ్మణ్యం రెడ్డి, కే శ్రీనివాసులు హైమావతి సుబ్బలక్ష్మమ్మ, సుశీలమ్మ, నాదముని పాల్గొన్నారు.





## జీఎస్టీ తగ్గింపుతో పేదప్రజలకు సూపర్‌సేవింగ్స్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో పేద ప్రజలకు వరంగా మారిందని సేవింగ్స్ చేసుకునే అవకాశం కలిగిందని తెలుగుదేశం పార్టీ సి మల్లవరం ఇంచార్జ్ మనోహర్ చౌదరి పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 తగ్గింపు ఫలాలు ప్రతి గడపగడపకు తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహించేలా తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశించడంతో తెలుగు తమ్ముళ్లు జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తిరుపతి రూరల్ మండలం మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మనోహర్ చౌదరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఈనెల 22 నుండి చాలా వస్తువులపై జీఎస్టీ పన్ను 12 శాతం నుంచి ఐదు శాతం వరకు తగ్గించిందని చెప్పారు. 5 స్లాబ్ నుంచి 2 స్లాబ్‌కు తగ్గించిందని ఆయన అన్నారు, కూటమి ప్రభుత్వం పేదప్రజల కోసం జీఎస్టీని తగ్గించడం చాలా సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ఈ గణనీయ తగ్గింపు వలన ప్రజలందరికీ సేవింగ్స్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు నవీన్ రాజు,సావలి, ముని రాజ, ప్రభు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్‌యన్.పురంలో కానరాని బస్ స్టాండ్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం తుకివాకం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్.ఎన్ పురంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆక్రమణకు గురైందని స్థానిక ప్రజలు సంబంధిత ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తున్నారు. ఈ బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులు వేచి ఉండాల్సిన ప్రదేశంలో రేషన్ దుకాణం దర్శనమిస్తోంది. ఈ ప్రాంతంలో రేషన్ షాప్ ఉండటంతో ప్రజలు రేషన్ బియ్యం కొరకు రోడ్డుపై బార్లు తీరాల్సిన పరిస్థితి నెలకొంటుంది. స్థానిక ప్రజలు మాత్రం ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రదేశంలో కాకుండా ఇలా రోడ్డుపై రేషన్ షాపు అధికారులు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా ఈ బస్టాండ్ ఆక్రమణ పై మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఎంపీటీసీ ఆనందరావు కూడా మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి మండల రెవెన్యూ అధికారులు, మండల ఎంపీడీవో అధికారులు రోడ్డుపై ఆక్రమణకు గురైన రేషన్‌షాప్‌ను తొలగించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఇచ్చి సుమారు ఆరు నెలలు కావుతున్నప్పటికీ ఇంతవరకు అధికారులు పట్టించుకోలేదని ఎంపీటీసీ ఆనందరావు తెలిపారు. ఈ మార్గంలో ఎస్ఎన్ పురం, గంగుంట, అంబేద్కర్ కాలనీ గ్రామముల ప్రజలు బస్ కోసం వేచి చూసే పరిస్థితి ఈ ఆక్రములతో ప్రయాణికులకు నిలువని నీడ లేకుండా ఉంటోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఆక్రమణకు గురైన బస్టాండ్ ప్రాంతం ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చూడాలని అలాగే ప్రజలు ప్రమాదాలకు గురై ప్రదేశంలో కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలో రేషన్ షాప్ ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## ఆర్టీసీ బస్టాండు లోపలికి బస్సులు రావడంలేదని ప్రయాణీకుల ఆందోళన

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వాకాడు ఆర్టీసీ బస్టాండు లోపలికి బస్సులు రావడంలేదని ఆదివారం ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణీకుల వివరాల మేరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి మల్లాం వెళ్ళేందుకు చిట్టమూరు-మల్లాం ఎక్స్ప్రెస్ సర్వీసు కొరకు పడిగాపులు కాస్తున్నామన్నారు. ఈ క్రమంలో 4.30గంటలకు వచ్చిన చిట్టమూరు-మల్లాం ఎక్స్ప్రెస్ బస్సు బస్టాండు లోపలికి రాకుండానే బాలకృష్ణారెడ్డి విగ్రహం వద్ద నుంచి నేరుగా స్వర్ణముఖి నది కరకట్ట బైపాస్ మీదుగా మల్లాం వెళ్ళిపోయింది. ఈ సర్వీసు కొరకు దాదాపు రెండు గంటల నుంచి బస్టాండులో వేచి ఉన్న ప్రయాణీకులు ఆవేధన చెందుతూ చేసేది ఏమీలేక బాడుగ ఆటోలో వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడింది. వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎంసీ పెంచలయ్య నిర్లక్ష్యం కారణంగానే డిపోకు చెందిన బస్సులు మెయిన్ బస్టాండు లోపలకు రాకుండా బయట నుంచి వెళ్ళిపోతున్నాయని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎలాంటి సంఘటనలపై అనేక సార్లు డిపో మేనేజర్కి మొర పెట్టుకున్నా ఉపయోగం లేదని, దీని ఫలితంగానే వాకాడు ఆర్టీసీ బస్టాండు పాడుపడి ఉందని ప్రయాణీకులు ఆవేధన వ్యక్తం చేశారు. అసలు ఆర్టీసీ అధికారులు వాకాడు బస్టాండ్ అసలు పట్టించుకోవడంలేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. బస్టాండు పరిశీలనకు అధికారులు వచ్చిన దాఖలాలు కూడా లేవంటున్నారు. సారి ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌కు వచ్చి పరిశీలిస్తే అర్థమవుతుందని స్థానికులు చెబుతున్నారు.

## అల్లూరుపాడు రిజర్వాయర్ పనులపై సీఎం దృష్టికి

**గూడూరు, మేజర్‌న్యూస్:** అల్లూరుపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను వేగవంతం



చేయాలని, అవసరమైన పరిపాలనా అనుమతులను మంజూరు చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్సీ బల్లికల్యాణ్ చక్రవర్తి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఆవరణలో సీఎం ఛాంబర్లో కలసిన ఎమ్మెల్సీ వినతిపత్రం అందజేశారు. 2018లో ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు రూ.310.39కోట్ల పరిపాలనా అనుమతి ఇచ్చి పనులు ప్రారంభించినా, భూసేకరణ, అటవీ అనుమతులు, మట్టికొరతల కారణంగా పురోగతి లేకపోయిందన్నారు. ప్రస్తుతం సమస్యలు పరిష్కార దశలో ఉన్నాయని, తాజా అంచనాల ప్రకారం శేష పనుల వ్యయం రూ.733.77 కోట్లు కాగా, ఇప్పటికే మంజూరైన నిధులు మినహాయిస్తే రూ.423.38కోట్లకు కొత్త పరిపాలనా అనుమతి అవసరమని ఎమ్మెల్సీ వివరించారు. ప్రాజెక్టు పూర్తయితే 90,464 ఎకరాలకు సాగునీరు, 223 గ్రామాలకు త్రాగునీటి సదుపాయం లభిస్తుందని, రైతులకు ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని, అవసరమైన పరిపాలనా అనుమతులను మంజూరు చేయాలని సీఎంకి విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి... ఒకరికి తీవ్ర గాయాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండల పరిధిలోని అయ్యప్ప రెడ్డిపాలెం క్రాస్





రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో పండ్లూరు గ్రామానికి చెందిన బందిలి వెంకట చందు (23) మృతి చెందగా అతని స్నేహితులు దార్ల తిరుమలకు తీవ్ర గాయాలు కాగా కాబాక కృష్ణ తేజకు స్వల్ప గాయాలయ్యాయి. బందిలి వెంకట చందు అతని ఇద్దరి స్నేహితులతో కలిసి చెన్నై నుంచి నెల్లూరు వెళ్లే మార్గంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న అయ్యప్ప రెడ్డి పాలెం క్రాస్ రోడ్డు సమీపంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వెంకట చందు, తిరుమలను నాయుడుపేట ప్రభుత్వ తరలించగా వెంకట చందు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తిరుమలను మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. ఈ సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదం ఏ విధంగా జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యతోనే ఉత్తమ ప్రగతి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** విద్యతోనే ఉత్తమప్రగతి సాధించగలమని ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ఎర్రమ రెడ్డిపల్లి, ఓబులాయిపల్లి గ్రామాల్లో ప్రగతి స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి క్రమంతప్పక ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని బడి ఈడు పిల్లలు ఎవరు బడి మానేసి పనులకు వెళ్ళవద్దని చెప్పారు. విద్యతోనే అభివృద్ధిలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చున్నారు. విద్యార్థి దశ నుండే



ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై కర పత్రాలను ఆవిష్కరించారు.

## గణపర్తికి చంద్రబాబు భరోసా.. కీలక నామినేటెడ్ పదవి ఖరారు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్‌నాయుడు ఆదివారం కలిశారు. అసెంబ్లీ ప్రాగణంలో ముఖ్యమంత్రిని కలిసిన కిషోర్ నాయుడు మండలంలోని పలు ప్రజా సమస్యలు,అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించినట్లు తెలిపారు.రాష్ట్ర ఉన్నత స్థాయి నామినేటెడ్ పదవి ఆశిస్తున్న కిషోర్ నాయుడుకు త్వరలోనే పదవి కేటాయించనున్నట్లు చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు ఆయన అభిమానులు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగు దేశంపార్టీలోనే పదవుల ఆశించకుండా పార్టీ పటిష్టతకు క్రియాశీలకంగా పనిచేసి, కోట్లాది రూపాయల విలువైన సొంత భూములను ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన గణపర్తి కుటుంబ రాజకీయ వారసుడు కిషోర్ నాయుడుకు రాష్ట్ర ఉన్నత స్థాయి పదవిని కేటాయించాలని స్థానికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు కోరుతున్నారు.



## డీసీఎంఎస్ చైర్మన్ మృతి పార్టీకి తీరనిలోటు

### ఆయన చిత్రపటానికి పలువురు నివాళి
### కర్మక్రియల్లో పాల్గొన్న చంద్రగిరి, చిత్తూరు ఎమ్మెల్యేలు, తుడా చైర్మన్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లటు అని చంద్రగిరి ఎమ్మెల్యే నాని, చిత్తూరు ఎమ్మెల్యే గురజాడ జగన్మోహన్, తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ దివాకర్ రెడ్డి అన్నారు. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ గడ్డంవారిపల్లి గ్రామంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కర్మక్రియలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకుల పాల్గొని సుబ్రహ్మణ్యంనాయుడు చిత్రపటానికి పూలమాలేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మాట్లాడుతూ పార్టీకి ఎనలేని సేవలు చేశారని, ఆయన లేనిలోటు తీర్చలేమని అన్నారు. స్థానిక కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలుతో కలసి డీసీఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే నాని, ఎమ్మెల్యే జగన్మోహన్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.







## 3కే రన్ విజయవంతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంజిఎం గ్రూపు సంస్థలు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29 వతేదీ ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రన్ శ్రీకాళహస్తి రన్ 3కె రన్ నిర్వహించారు. ఈ 3కె రన్‌లో 600మంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఆరిఓ ఏం.భాను ప్రకాష్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ పి.భవాని ప్రసాద్, ఎంజీఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్‌లు జండా ఊపి ప్రారంభించారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంజీఎం హాస్పిటల్స్ వారు చేసిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలకు ఆరోగ్యం గురించి అవగాహన కల్పిస్తూ ఈ 3కె రన్‌లో అందరిని భాగస్వాములను చేసిన ఎంజీఎం యాజమాన్యానికి ధన్యవాదములు తెలిపారు. ఎంజీఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గత 4 సంవత్సరాలుగా ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈ రన్ శ్రీకాళహస్తి రన్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి విచేసిన పెద్దలకు, పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్స్‌లో గుండె సంబంధిత ఓపి పూర్తి ఉచితంగా చూస్తారని, 28,29,30 తేదీలలో 50 శాతం రాయితీతో ఈసీజీ, టుడి, ఈసిహెచ్‌ఓ ట్రెడ్ మిల్ పరీక్షలు చేస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు ప్రతీ రోజు ముందు జాగ్రత్తగా వ్యాయామం చేస్తూ అందరు ఆరోగ్యంగా ఉండాలని ఈ రన్ శ్రీకాళహస్తి రన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.





## శ్రీదుర్గా దేవి అలంకారములో శ్రీశక్తి చాముండేశ్వరీ దేవి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలము తుమ్మలగుంట వద్ద గల శ్రీశక్తి చాముండేశ్వరి దేవి దేవాలయములో ఆదివారము ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారం, హోమం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ యొక్క కార్యక్రమాలకు ఉభయదారులు, ధర్శన్ ఇన్త్ర్నేషనల్ కంపెని ఉద్యోగస్థులు బి.లోకేష్ యాదవ్,వై.దిలీప్ కుమార్ ఆధర్యంలో కంపెనిస్టాప్, వై.హేమాద్రి, రామకృష్ణమనాయుడు, సునీత, టి.సుధాకర్, ఆర్.ఉషారాణి, రామమోహన్‌సింగ్, డి.గీతా, జయపాల్ నాయుడు, నాగమణి, ఇ.అనిత, హేమగిరి, దంపతులు, ఉభయదారులుగా కార్యక్రమములు నిర్వహించడమైనది. ఈకార్యక్రమమునకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు. ఉభయదారులకు ముఖ్య అతిథులకు ఆలయ దర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలకడమైనది. ఉభయదారులకు, అతిథులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వారికి అమ్మ వారి తీర్థ ప్రసాదములు, అమ్మ వారి చీర, అమ్మవారి పోటోలు, బహుకరించి, ఘనంగా సత్కారములు చేయడమైనది. భక్తులకు ఏర్పాట్లు అన్ని ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి ఏర్పాట్లు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, ఆలయ పురోహితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





మోహినీ అవతారం..
మాయా మోహా నాశనం..

మోహినీ అవతారం సేవలో కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు

# మోహినీ అలంకారంలో.. జగన్మోహనకారుడు



**తిరుమల, మేజర్ న్యూస్**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన ఆదివారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు మోహినీ రూపంలో సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.



వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.



**మోహినీ అవతారం–మాయామోహ నాశనం...**

ఈ అలంకారం ద్వారా జగత్తు అంతా మాయా మోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయ లోలులు కాక తప్పదని స్వామివారు ఈ రూపంలో చాటి చెబుతున్నారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవారి గరుడసేవ

### తిరుమాడ వీధుల్లో మార్మోగిన భక్తజనసందోహం

**తిరుమల మేజర్ న్యూస్** తిరుమల వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదోరోజైన ఆదివారం రాత్రి మలయప్ప



స్వామి వారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాలధరించి భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం 6 గంటలపైన గరుడసేవ ప్రారంభమైంది. వాహనం ముందుగజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో మలయప్ప స్వామిని గరుడునిపై తిలకించి భక్తిపారవస్యంలో పులకించారు. అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించుకున్నారు.

**గరుడ వాహనం–సర్వపాప ప్రాయశ్చిత్తం...** పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని



తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈఓ వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఐదవరోజు, ఆదివారం ఉదయం మోహినీ అవతారం వాహనసేవ కన్నుల పండువగా జరిగింది. పట్టు పీతాంబరాలలో, సర్వాభరణ భూషితుడై, జగన్మోహిని రూపంలో ఉన్న శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ మోహినీ అవతారం సేవ సందర్భంగా, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు కనువిందు చేశాయి. ఈరోజు వాహన సేవలో మొత్తం 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 26 కళా బృందాలు పాల్గొన్నాయి. ఈ బృందాలలో మొత్తం 568 మంది కళాకారులు తమ ప్రదర్శనలతో వాహన సేవ శోభను మరింత ఇనుమడింపజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒరిస్సా, పుదుచ్చేరి, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, పంజాబ్, తమిళనాడుకు చెందిన బృందాలు పాల్గొన్నాయి.

**ముఖ్య అంశాలు....** మోహినీ అవతారం వాహన సేవ సందర్భంగా కేరళకు చెందిన కళాకారులు ప్రదర్శించిన 'మోహినీ అట్టం', 'గోపికానృత్యం' 'తిరువథారకలి' నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్ణాటకకు చెందిన 'మోహినీ భస్మాసుర యక్షగానం', 'దాసవాణి నృత్యవైభవం', రాజస్థాన్ నుంచి 'కల్బెలియా' నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి 'బదాయ్', 'గిరిజన జానపద నృత్యాలు', చత్తీస్‌ఘడ్ నుంచి 'ప్రరవ్ పూజ', పంజాబ్ నుంచి బంగ్రావంటి వివిధ రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే కళారూపాలు ప్రదర్శించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ కళాకారులు ప్రదర్శించిన 'ధింసా', 'కిట్టయ్య లీలలు', 'దమరుక ధ్వని విన్యాసం' 'చెక్క భజన' వంటి సాంప్రదాయ కళలు వాహన సేవకు మరింత ఆధ్యాత్మిక శోభను తెచ్చాయి. ఈ విధంగా వివిధ రాష్ట్రాల కళాప్రదర్శనల నడుమ శ్రీవారి మోహినీ అవతారం వాహన సేవ వైభవంగా జరిగింది, భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు.







ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# శ్రీకాళహస్తి పట్టణం గుమ్మడి పూడి దశరథ ఆచారికి ఆంధ్రప్రదేశ్ టూరిజం ఎక్సలెంట్ అవార్డు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం డాక్టర్ గుమ్మిడిపూడి దశరథాచారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డిపార్ట్‌మెంట్ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డిపార్ట్‌మెంట్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా ఆర్ట్స్, కల్చర్ పరిధిలో ఎక్సలెంట్ అవార్డు 2024-2025 అందించారు. ఈ ఎంపికకు ముఖ్యమైన కారణం, గత 40 సంవత్సరాలుగా హస్త కళలకు వారు చేసిన సేవలకు గుర్తింపు చూపించడం జరిగింది. దశరథ ఆచారి మొట్టమొదట విద్యా భ్యాసం నుండి కూడా ఆర్ట్స్ కల్చర్ పట్ల ఉన్న ఆసక్తితో, వారి కుటుంబంలో దారు శిల్పం బొమ్మలు తయారీలో ప్రాధాన్యం ఇచ్చి, వారిని ప్రోత్స హించారు. వారి సహాయంతో ఆర్ట్స్ అండ్ కల్చర్ పరిధిలో రాష్ట్ర, జాతీయ అవార్డులను పొందేలా మార్గదర్శనం చేశారు. అదేవిధంగా ఇతర కళలపై ఉన్న అభిరుచితో ఆంధ్రప్రదేశ్‌లో ఇతర హస్తకళలకు ప్రోత్సాహం కల్పించేం దుకు కళా సృష్టి అనే స్వచ్ఛంద సేవా సంస్థను 1995లో స్థాపించి, ఆ సంస్థ ద్వారా రాష్ట్రంలో ఉన్న దోల్ బొమ్మలు, ఉదయగిరి కత్తీ తయారీ, ఫ్లోర్ మ్యాట్లు, బీడ్స్ జ్యువెలరీ, కాగిత గుజ్జు బొమ్మలు, కలంకారి, కొయ్యలక్క పిడతలు, రాజా రాణి బొమ్మలు, దారు శిల్పాలు మొదలైన కళాకారులను ప్రోత్సహించి, వారు తయారు చేసిన ఉత్పత్తులను డెవలప్మెంట్ కమిషనర్ చేనేత జౌళి శాఖ, ఢిల్లీ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ ముంబై వారి సహకారంతో అనేక ప్రోగ్రామ్లను నిర్వహించారు. వీటిలో ముఖ్యమైనవి: శిక్షణ, ఆధునిక డిజైన్లు, ఎక్స్పోజర్ విజిట్లు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు, బ్రోచర్లు మొదలైనవి. వారు తయారు చేసిన ఉత్పత్తులను అమ్మే విధంగా తిరు



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆచారి

మల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో కళ్యాణ మండపాల్లో అనేక ప్రదర్శనలు ఏర్పాటు చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న హస్తకళలతో పాటు, భారతదేశంలో ఇతర హస్తకళా కళాకారులను కూడా ప్రోత్సహించడం జరిగింది. వారి ప్రదర్శన ద్వారా కళాకారులూ ఉత్పత్తులు అమ్మకాలు చేయ డం జరిగింది. హస్తకళలతో పాటు, భారతదేశంలో చేనేత ఉత్పత్తులను కూడా ప్రదర్శించడం జరిగింది. కళాకారులను రాష్ట్ర, జాతీయ అవార్డులకు ప్రోత్స హించడం కూడా జరిగింది. భారతదేశంలో ముఖ్య నగరాల్లో, స్టేట్, సెంట్రల్ గవర్నమెంట్ ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్లలో పాల్గొని అనేక కళాకారులకు సహాయం అందించి, వారి ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో ప్రదర్శించడం జరిగింది. డాక్టర్ గుమ్మిడిపూడి దశరథాచారి చిన్ననాటినుంచి విద్యాభ్యాసం చేస్తూ, హస్తకళలకు ఉన్న అభిమానం వల్ల వేలాది కళాకారులకు డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా సహాయం అందించారు. వారి కుటుంబంలో ముగ్గురు జాతీయ అవార్డు గ్రహీతలు, దారు శిల్పంలో ఆంధ్రప్రదేశ్ నుండి మొట్టమొదటి జాతీయ అవార్డు గ్రహీతలు కావడం విశేషం. డాక్టర్ దశరథాచారి జి. ముని లక్ష్మిని కలంకారి కళలో శిక్షణ ఇచ్చి, కలంకారి తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసి, సుమారు 400 మందికి శిక్షణ ఇచ్చారు. వారి కుటుంబం మొత్తం హస్తకళలు అభివృద్ధికి కృషి చేస్తోంది. డాక్టర్ గుమ్మిడిపూడి దశరథాచారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ డైరెక్టర్ గానూ, వరల్డ్ ట్రేడ్ సెంటర్ ముంబై మెంబర్ గానూ, ప్లానింగ్ కమిషన్ సిట్టింగ్ కమిటీ మెంబర్ గానూ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ విశ్వబ్రాహ్మణ సంఘం డైరెక్టర్ గానూ అనుభవం కలిగినవారు. ఈ అనుభవాలు కూడా అవార్డు పొందడంలో కీలకంగా సహకరించాయి. దశరథ ఆచారి విద్యాభ్యాసం ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు పల్లమాల గ్రామ పాఠశాలలో, 8 వతరగతి నుండి పదవ తరగతి వరకు నెహ్రూ మున్సిపల్ హై స్కూల్, తిరుపతి, ఇంటర్మీడియట్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల సత్యవేడు, డిగ్రీ, బిఎస్సీ స్వామి విద్యాప్రకాశానంద ఆర్ట్స్, సైన్స్ కళాశాల శ్రీకాళహస్తి, ఎం.ఎస్.సి బాటనీ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి. అనంతరం గౌరవ డాక్టరేట్‌ను ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, బెంగళూరు నుండి పొందారు.

## మహా చండీ అవతారంలో వైష్ణవి దేవి!



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రుల్లో ఏడవ రోజున మహా చండి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి ఉదయమే పంచామృతాభిషేకం చేసి భక్తులకు మహా చండి అలంకారంలో అమ్మవారి దర్శన మహా చండి అలంకారంలోభాగ్యం కల్పించారు. హైదరాబాద్, పుంగనూరు, చౌడేపల్లి, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈరోజు ఉభయ దారులుగా హైదరాబాద్కు చెందిన ఫణి కుమార్ ధర్మపత్ని సంధ్య , పుంగనూరుకు చెందిన లాయర్ మల్లికార్జున రెడ్డి ధర్మపత్ని సత్య కుమారి, రామకృష్ణారెడ్డి ధర్మపత్ని రూప కుమారి, దామోదర్ సార్ ధర్మపత్ని నాగేశ్వరమ్మ, పుదిపట్లకు చెందిన ముని వెంకట్ రెడ్డి ధర్మపత్ని నాగమ్మ గా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా డిజిటల్ బుక్ ఏర్పాటు

### - మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశంగా కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నాయకులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కార్యకర్తలు సమక్షంలో క్యూఆర్ కోడ్ ని ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాటు దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, వీ కృష్ణారెడ్డి, కోగిల సుబ్రహ్మణ్యం, చెవిరెడ్డి మధు రెడ్డి, శివ యాదవ్, పగడాల రాజు, సూరా సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, కంఠ ఉదయ్ కుమార్, సిరాజ్ భాష, పటాన్ ఫరీద్, మున్నా రాయల్, డాక్టర్ శంకర్, పసల కృష్ణయ్య,కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, పసల సుమతి, మునిరత్నం రెడ్డి, ముని కృష్ణారెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, జయ కృష్ణ రెడ్డి, జీవికి రెడ్డి, ఏర్పేడు శివయ్య తదితరులు పాల్గొన్నారు.



వైసిపి కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

## ప్రాణాపాయం నుండి బయటపడటంతో కుటుంబసభ్యులకు ఊరట



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణం కొత్తపేట కుమ్మర వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రవి గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతు న్నాడు. పలు ఆసుపత్రులలో చికిత్స పొందినప్పటికీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఈ విషయాన్ని వారు 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన అయన జననాయకుడు పోర్టల్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. తదుపరి చర్యగా తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో రవికి మెరుగైన వైద్యం అందేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సూచనలు జారీ చేశారు. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు స్విమ్స్ ఆసుపత్రి డైరెక్టర్లతో అర్ధరాత్రి సంప్రదించి రవి ఆరోగ్యం పట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్యులు రవిని పరీక్షించి, ఆయన తలలో గడ్డ ఉన్నట్టు గుర్తించి అత్యవసర శస్త్రచికిత్స చేపట్టారు. ఆపరేషన్ అనంతరం గుర్తు పట్టలేని స్థితిలో ఉన్న రవి, ఇప్పుడు మెల్లమెల్లగా కోలుకుంటూ కుటుంబ సభ్యులను గుర్తించి పలకరించడంతో అందరికీ ఆనందం కలిగింది. రవికి మెరుగైన వైద్యం అందించడంలో సహకరించినందుకు ముఖ్యమంత్రికి, యువ నాయకుడు నారా లోకేష్ కు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులుకు, వైద్యులు సురేష్ బాబుకు, సమాచారాన్ని వెంటనే అందజేసి చర్యలు తీసుకున్న క్లస్టర్ ఇంచార్జి కన్నన్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో రవికి తోడ్పడటానికి ముందుకొచ్చిన రుయా ఆసుపత్రి నర్సు సౌందల ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చారు. ఆసుపత్రిలో తన విధులు ముగించుకున్న తర్వాత మిగిలిన సమయాన్ని రవితో గడుపుతూ, ఆయన కోలుకోవడంలో విశేష సహకారం అందించారు. స్థానిక టిడిపి నాయకులు ఆమె సేవాభావాన్ని అభినందించారు. కుటుంబ సభ్యులు ఇప్పుడు రవి కోలుకుంటున్నారని తెలియజేస్తూ, సహకరించిన టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు.. పట్టు వస్త్రాలు సమర్పించిన లీలాకృష్ణ దంపతులు



**రామచంద్రపురం మేజర్ న్యూస్** మండలంలోని సూరావారిపల్లి లో ఏక వీర సేవా ఫౌండేషన్ సార ధ్యంలో జరుగుతున్న శరన్న దసరా ఉత్సవాల్లో భాగంగా శక్తి స్వరూపిణి,శ్రీ మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా న్యాయవాది మోమిడి లీలా కృష్ణ దంపతులు, తమ గృహం నుంచి బంధుమిత్రులతో కలిసి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు సురభి గోసంరక్షణ శాలలో ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా అమ్మవారిని ఆది వారం శ్రీ మహాలక్ష్మీ అవతారంలో అలంకరిం చారు ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పిం చారు ఈ సందర్భంగా వారిని ఆలయ కార్య నిర్వాహకులు ప్రవీణ్ ,హరి, యుగంధ ర్,పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం యాగశాలలో జరుగుతున్న హోమాల నందు భాగస్వాములు చేసి పూర్ణాహుతి గావించారు అనంతరం ఘనంగా సన్మానించి అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగి స్తూ దసరా మహోత్సవాలను పురస్కరించుకొని ఈ బహుత్కర కార్యక్రమం నా చేతుల మీదుగా పట్టువస్త్రాలు సమర్పించడం, అదేవిధంగా భక్తులకు అన్నదానం చేయడంతో పాటు అమ్మవారి పూజలో పాల్గొని హారతులు ఇవ్వడం పూర్వజన్మ సుకృతమని అమ్మవారి దివ్య దర్శన భాగ్యం కలిగిందన్నారు అదేవిధంగా లోకం సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు రాష్ట్ర ప్రజలు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లీలా కృష్ణ పిన్నమ్మ రేవూరి పార్వతమ్మ ఆమె కుమార్తెలు రాజేశ్వరమ్మ, రమాదేవి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
సోమవారం
॥ 29 సెప్టెంబర్ 2025 ॥
CHITTOOR చిత్తూరు

# వైభవంగా శ్రీవారి గరుడసేవ



## తిరుమాడ వీధుల్లో మార్మోగిన భక్తజనసందోహం

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన ఆదివారం రాత్రి శ్రీ మలయప్ప స్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం 6 గంటల పైన గరుడ సేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

//తిరుమల మేజర్ న్యూస్//























# శ్రీ వారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక



# తిరుమలలో గరుడోత్సవం... అష్టదిగ్బంధంలో అలిపిరి టోల్గేట్

### యాత్రికులకు నరకం... నానా అగచాట్లు..
### రద్దీ నియంత్రణకు ఏడువేల మంది పోలీసులతో అసాధారణ భద్రత
### భద్రత కారణంగా తిరుపతి నగరంపై పోలీసు నిఘా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 24వ తేదీ నుంచి



ప్రారంభమయ్యాయి. ఆదివారం రాత్రి శ్రీవారికి నిర్వహించే గరుడోత్సవానికి జిల్లా నుంచే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో యాత్రికులు వస్తుండడం సహజం. కనీసంగా ఐదు లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంటుందన గత రికార్డులను పరిశీలించి, అంచనా వేసిన టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేశారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన అసాధారణ భద్రత కారణంగా తిరుపతి నగరాన్ని పోలీసులు అష్టదిగ్బంధం చేశారు. ఈ పరిస్థితుల్లో మధ్యాహ్నం ఒంటి గంటకే కేవలం 50,523 మంది యాత్రికులను మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో తరలించగలి గారు. ఆదివారం సాయంకాలం 5 గంటలకు ఆ సంఖ్య పెరిగే అవకాసం ఉన్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ తిరుపతి రీజనల్ మేనేజర్ జగదీష్ కార్యాలయవర్గాలు చెప్పాయి. తిరుమల గరుడోత్సవం రోజు గతంలో ఎన్నడూ లేని విధంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లు ఔరా అనిపించే విధంగానే కనిపిస్తున్నాయనడంలో సందేహం లేదు.



ప్రొటోకాల్, ఇతర వీఐపీలు వారి సిఫారసులతో మాత్రమే సొంత వాహనాలను తిరుమలకు అనుమతించడం కనిపించింది. తిరుమలకు వెళ్లడానికి ప్రధానద్వారంగా ఉన్న అలిపిరి పాదాల మండపం సమీపంలోని గరుడ సర్కిల్ ను చరిత్రలో మొదటిసారి పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరాచారి సారధ్యంలో భారీగా పోలీసులను మోహరించారు. తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4000 వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. తిరుపతిలో అలిపిరి లింక్ బస్ స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, టూరిజం ఓపెన్ ఏరియాల్లో 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయించారు.

**కట్టు దిట్టమైన భద్రతా....** ఈసారి బ్రహ్మోవాలకు ఆరు వేల మంది పోలీసులు విధుల్లో ఉంటారు. టీటీడీ విజిలెన్స్ విభాగంలోని 1,500 మందికి సివిల్ పోలీసులు అదనం. గరుడోత్సవం రోజు అదనంగా 1300 మంది పోలీసులు బందోబస్తులోకి వస్తారు" అని టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. తిరుపతి చేరుకున్న రాయలసీమ, నెల్లూరు, ఇతర జిల్లాల పోలీసులు రంగంలోకి దిగారు. అనూహ్య మైన ఆంక్షలతో తిరుమలకు రద్దీ నియంత్రణకు అవకాశం కల్పిస్తున్నట్లు వాతావరణం కనిపిస్తోంది. ఆదివారం మధ్యాహ్నానికే తిరుమల శ్రీవారి ఆలయ మాడ వీధులు యాత్రికులతో కిక్కిరిసినట్లు సమాచారం అందుతోంది. గ్యాలరీల్లో తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా ఇనుప బారికేడ్లతో కాంపార్టుమెంట్లు ఏర్పాటు చేసింది. నాలుగు వైపులతో పాటు శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న సువిశాల మైదానంలో బేడి ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు టీటీడీ లెక్కల ప్రకారం 1.80 లక్షల మంది కూర్చేనే అవకాశం ఉంది.

**తిరుపతి లోనే భక్తులకు అష్ట కష్టాలు...** తిరుపతిలోనే భక్తులకు గరుడోత్సవం చుక్కలు కనిపిస్తున్నాయి. చాలా మంది భక్తులు ఇంతక ముందు ఎన్నడూ మేము ఇలాంటి పరిస్థితిని ఊహించలేదు. దేవుడిని చూడాలనే కోరిక ముందు ఇవి పెద్ద కష్టాలు కాదులే" అనుకుంటున్నామని భక్తులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. కొంతమంది భక్తులను టీటీడీ ఎస్వీబీసీ స్టేషన్ సమీపంలో కారు ఆపేశారు. అక్కడి నుంచి నడిచివస్తున్నాం. చాలా ఇబ్బందిగా అనిపిస్తోంది. గతంలో ఎన్నడూ ఎలాంటి దుర్భరమైన స్థితిలో చూడలేదని భక్తులు వ్యాఖ్యానించారు. ఇలాంటి కఠినమైన నిబంధనల వల్ల యాత్రికుల సంఖ్య క్రమబద్ధీకరించడం ఏమో కానీ, తిరుమలకు వెళ్లాలంటేనే భయపడే విధంగా చేస్తున్నారు అని అభిప్రాయపడ్డారు. తిరుమలతో పాటు తిరుపతిలో కూడా భారీ భద్రత కల్పించారు. అందులో ప్రధానంగా చీమ కదిలిన తెలిసే విధంగా యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గత పదేళ్లతో పోలిస్తే బ్రహ్మోత్సవాల్లో ద్విచక్రవాహనాలు కూడా అనుమ తించేవారు. యాత్రికుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో గరుడోత్సవానికి ముందు రోజు నుంచి మరుసటి రోజు వరకు అంటే 48 గంటలపాటు తిరుమల కు బైక్ లు అనుమతించని విధానం వైసీపీ ప్రభుత్వంలో అదనపు ఈఓగా ఉన్న ఏవీ.ధర్మారెడ్డి ఆంక్షలు అమలులోకి తెచ్చారు. ద్విచక్ర వాహనాల పార్కింగ్ కు అలిపిరి సమీపంలోని భూదేవి కాంప్లెక్స్ వద్ద టీటీడీ ఇంజనీరింగ్ విభాగం ద్వారా ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేసే విధానం అమలులోకి తెచ్చారు. అలిపిరి బైపాస్ మార్గంలోని జూపార్కుకు సమీపంలో అంటే ఐదు కిలోమీటర్ల దూరం లో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచే కాకుండా, ఆ రాష్ట్రాల సరిహద్దుల్లోని ఆంధ్రలోని పట్టణాల నుంచి కూడా భారీ సంఖ్యలో బస్సుల్లో వచ్చారు. ఆ బస్సులన్నీ అక్కడే పార్కింగ్ చేయించారు. సిబ్బందికి భోజన సదుపాయం కల్పించడానికి టీటీడీ మొదటిసారి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక్కడి నుంచి అలిపిరి బస్టాండు వద్దకు రావడానికి, తిరుమల నుంచి వచ్చాక అంతదూరంలోని పార్కింగ్ కేంద్రం వద్దకు వెళ్లడానికి బస్సులు అందుబాటు లేక దీంతో యాత్రికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. బ్రహ్మోత్సవాల కోసం యాత్రికులకు ఇబ్బంది లేకుండా ఈ సంవత్సరం 435బస్సులు నడుపుతున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ రిజనల్ మేనేజర్ జగదేశ్ చెప్పారు. గరుడోత్సవం రోజు మూడు వేల ట్రిప్పులు తిప్పారు.సాధారణ రోజుల్లో తిరుమలకు తిరుపతి డిపో నుంచి 103 బస్సులు, అలిపిరి డిపో నుంచి 147 బస్సులు, మంగళం డిపో నుంచి మాత్రమే 90 బస్సులు, తిరుమల డిపో నుంచి 93 అల్ట్రా డీలక్స్ నడుపుతున్నాం" ఆర్ఎం జగదేశ్ వివరించారు. అంటే రోజుకు 1,350 ట్రిప్పుల్లో సగటున 77,500 మంది ప్రయాణికులను తరలిస్తున్నట్లు ఆయన వివరించారు. గరుడోత్సవం రోజు 3,500 సర్వీసులు సోమవారం ఉదయం వరకు నిరంతరాయంగా నడపడానికి అనుమతి ఇచ్చామని ఆయన తెలిపారు.





## భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

**గూడూరు మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకువెళదామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు సీపీఐ కార్యాలయంలో సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా




నిర్వహించారు. షహిద్ సర్దార్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత దేశంలో వాస్తవ పరిస్థితులను అవగాహన చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. అన్యాయం, అక్రమాలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. భగత్ సింగ్ యువతలో చైతన్యాన్ని కోరుకున్నారని ఆయన త్యాగాలను వివరించారు. యువత భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ నాయకులు వై. సునీల్, మాజీ నాయకుడు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు యస్వంత్, మోహన్, దుర్గ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘ ఆధర్యంలో ఆత్మీయ సమావేశం

**గూడూరు, మేజర్‌న్యూస్:** సిఆర్‌రెడ్డి కళ్యాణ మండపం నందు సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ సమావేశంలో అధ్యక్షులు శ్రీకిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్లకు సహాయం చేస్తామని, రెడ్లకే కాకుండా ఇతరులకు కూడా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తిరుపతి నుంచి వచ్చిన సుమతి రెడ్డి మాట్లాడుతూ సింహపురి రెడ్డి సంక్షేమం సంఘం మీద ఉన్న అభిమానంతో ఇంత దూరం వచ్చానని, ఈ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని, నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. గుణ్ణం సేవా ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి 25 మంది పేదలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అలాగే రెడ్డి సంక్షేమ సంఘం కోసం విరాళాలను అందజేశారు. సనత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుతవం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద రెడ్లకు సబ్సిడీతో కూడిన రుణాల అందజేయాలని అన్నారు. వంజవాక సతీష్ రెడ్డి, కూరపాటి శ్యాంప్రసాద్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పేట వెంకటకృష్ణారెడ్డి, బండి ధనంజయ రెడ్డి, సిద్ధారెడ్డి, రాఘవరెడ్డి, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, మీరా రెడ్డి, కోట రెడ్డి సంఘం నాయకులు, నెల్లూరు రెడ్డి సంఘం నాయకులు, చిలుకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.



## వల్లూరు వారి వివాహ ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యే దంపతులకు అందజేత

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రేపు నెల 2న నెల్లూరు పట్టణంలోని .వి.ఆర్ పెట్రోల్ బంక్ వద్ద శ్రీ కస్తూరి దేవి గార్డెన్స్ ప్రాంగణంలో జరగబోయే తన కుమార్తె శ్రీవిన్య వివాహనికి హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు సూర్య ప్రకాష్ రావు కుమారుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు మురళీకృష్ణ తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడులతో కలిసి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులకు ఆదివారం పెళ్లి పత్రికను ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు సూర్య ప్రకాష్ రావు రెండవ కుమారుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు రమేష్ కుమార్తె వివాహపత్రికను ఆదివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులకు ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు మురళీకృష్ణ, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు అందజేశారు. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నివాసంలో వారి మర్యాదపూర్వకంగా కలిసి విహానికి ఆహ్వానించారు. రేపు నెల 2న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు రమేష్, కామాక్షి జ్యేష్ఠ పుత్రిక శ్రీవిన్య– నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, పాటూరు గ్రామానికి చెందిన పెండెం వెంకటేశ్వర్లు – శ్రీమతి భారతి కుమారుడు శ్రీనివాస్ సాయివివాహం నెల్లూరు పట్టణంలోని కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ వద్ద కస్తూరి దేవి గార్డెన్స్ ప్రాంగణంలో జరగనుంది. ఈ నేపథ్యంలో వధూవరులను ఆశ్వీరదించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థ సారథి దంపతు లను ఆహ్వానించా రు. వారి వెంట తేదేపా నాయ కులు భాస్కర్ తది తరులు ఉన్నారు.



# ప్రజలు కొనుగోలు శక్తిని పెంచుతున్న చంద్రబాబు నాయుడుం డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీయస్టీ తగ్గింపు సంస్కరణల కారణంగా ప్రజల జీవితాలలో వెలుగులు నింపి,తద్వారా వారి కొనుగోలు శక్తి పెరిగేలా చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తోంది.జీఎస్టీ రేట్లు తగ్గిన తొలిరోజైన సెప్టెంబర్ 22న ఏకంగా రూ.11 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదయ్యాయి. ఒకవైపు జీఎస్టీ తగ్గింపుతో ధరలు దిగిరావడం... మరోవైపు పండుగల సీజన్ కావడంతో సామాన్యులు తమ ఇంటికి పెద్ద స్క్రీన్ గల టీవీలు, ఏసీలు కొనుక్కుంటున్నారని తెలిపారు. తొలిసారి తగ్గిన ట్రూఅప్ భారం కారణంగా 923 కోట్లు వినియోగదారులకు సర్దుబాటు చేసి చెల్లింపు చేయడం చంద్రబాబు ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని,2024-25లో వినియోగించిన యూనిట్‌కు 13 పైసలు చొప్పున వెనక్కి ఇచ్చేందుకు నిర్ణయించి, నవంబరు నుంచి వచ్చే ఏడాది అక్టోబరు వరకు నెలవారీ బిల్లుల్లో సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తామని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది అని హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు కొనుగోళ్ల ఖర్చులు తగ్గిన ఫలితంగా వైసీపీ హయాంలో అడ్డగోలుగా విద్యుత్తు కొనుగోళ్లు వాటిని కట్టడి చేసిన కూటమి ప్రభుత్వం త్వరలో మరో రూ.1059.75 కోట్లు ట్రూడౌన్ క్రింద సర్దుబాటు చేయబోతున్నట్లు తెలిపారు. పండుగ వేళ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శు భవార్త చెబుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ. 400 కోట్లు విడుదల చేసిందని, గత వైసీపీ ప్రభుత్వం రూ.4,000 కోట్లు బకాయి పెట్టగా కూటమి ప్రభుత్వం విడతల వారీగా వాటిని చెల్లిస్తూ వస్తోంది. ఇప్పటివరకు రూ.1,600 కోట్లు విడుదల చేయడం ద్వారా విద్యార్థి లోకంలో పండుగ వెలుగులు తీసుకొచ్చిందని, ఈ సందర్భంగా సియం చంద్రబాబు కి, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ కి మరియు మంత్రి వర్యులు నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం 15 నెలల సుపరిపాలనలో ప్రభుత్వ ప్రైవేటు రంగాల ద్వారా 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించి ఆయా కుటుంబాలలో సంతోషాన్ని నింపింది అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేయడం, ఆ తర్వాత అన్ని అవాంతరాలను అధిగమించి మంత్రి లోకేష్ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి, మెగా డీఎస్సీని ఒక యజ్ఞంలా విజయవంతంగా పూర్తిచేసి నియామక ప్రక్రియ సంపూర్ణం చేసి వారి జీవితాలలో పండుగ వాతావరణం తీసుకొచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి. నారాయణ,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి,తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు మణి,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అలంకారంలో శ్రీ ఆరిమాని గంగమ్మ



**ఎస్ఆర్‌పురం, మేజర్ న్యూస్ :** శ్రీ మహాలక్ష్మి అలంకారంలో శ్రీఆరిమాని గంగమ్మ భక్తులకు దర్శన భాగ్యం మిచ్చారు .మండలంలోని ఆరిమా కుల పల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ఆరిమాని గంగమ్మ కు ఆదివారం నవరాత్రి ఉత్సవం లో భాగంగా శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి అయినా వెంకట చలపతి ఆచార్యులు ముందుగా అమ్మవారికి శ్రీ నీలా గణపతి హెూమం శ్రీ మహాలక్ష్మి షోడశ పూజ , శ్రీ మహాలక్ష్మి హెూమం, మహా మంగళహారతి , అభిషేక ము నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది అమ్మవారికి అభిషేక కార్యక్రమం నిర్వహించా రు .మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహలు వెంక ట్ రాయల్ టి హిమాచలపతి రెడ్డి, సిద్దయ్య శెట్టి, జలంధర నాయుడు, హేమాద్రి యాదవ్ , వెంకట రమణ పాల్గొన్నారు.

## నేడు రెస్కో విద్యుత్ సహకార సంఘం సర్వసభ్య సమావేశం.

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం విద్యుత్ సహకార సంఘం (రెస్కో) సర్వసభ్య సమావేశంను నేడు నిర్వహించనున్నట్లు రెస్కో చైర్మన్ విజీ ప్రతాప్ కుమార్ తెలిపారు.సోమవారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశం కుప్పం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరు గుతుందన్నారు.ఈ సమావేశం పాలకవర్గం అనుమతితో, అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ డిపార్ట్మెంట్ ఆంధ్రప్రదేశ్ వారికి ఉత్తర్వులను అనుసరించి నిర్వహిస్తామన్నారు.ప్రధానంగా ఈ సమావేశంలో పాలకవర్గం నివేదిక, కుప్పం రెస్కో సొసైటీ బైలా సవరణ, కమిషనర్ పర్ కోపరేషన్ అండ్ రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ గుంటూరు వారు సమర్పించిన 1964 విచారణ, 51 నివేదిక అందజేయుట గురించి, రెస్కో చైర్మన్ అనుమతితో ఇతర అజెండాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పాలకమండలి సభ్యులు, వినియోగదారులు ఈ మహాజన సభలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్, ఎండీ సోము శేఖర్ లు కోరారు.

## ఉచిత నేత్ర చికిత్స శిబిరం

పలమనేరు మేజర్ న్యూస్ లయన్స్ క్లబ్ ఆఫ్ పలమనేరు సర్వీస్ ట్రస్ట్ పి ఈ ఎస్ వైద్యశాల కుప్పం వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బెంగళూరు ఆరాధన ప్రెసిడెంట్ లయన్స్ ఎస్. ఆనందన్ ఎం జె ఎఫ్, సెక్రటరీ లయన్ శ్రీధర్, ట్రెజరర్ లయన్ గురు రాజన్ వారి సహకారంతో ఆదివారం ఉదయం ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ పలమనేరు ప్రెసిడెంట్ కె.ఆర్ జయశంకర్ వారి ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారు కంటి పరీక్షలు నిర్వహించుకోవడం జరిగింది. ఇందులో 70 మంది కంటి పరీక్షలు నిర్వహించుకోగా 20 మందిని కంటి ఆపరేషన్ కొరకు ఎంపిక చేసినట్లు పి ఈ ఎస్ డాక్టర్ నారాయణ తెలిపారు. ఆపరేషన్ చేయించుకునే వారికి ఉచితంగా అద్దాలు ఇవ్వబడును. భోజన వసతి కల్పించబడును. కంటి ఆపరేషన్కు వచ్చువారు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె.ఆర్, జయశంకర్,సెక్రటరీ డాక్టర్ మహమ్మద్, ట్రెజరర్ పుగ లెంది, శ్రీరాములు శెట్టి, చంద్రయ్య శెట్టి, తదితరులు పాల్గొన్నారు.




## మన కర్తవ్యమే మన దేశానికి సేవ - 126వ ఎపిసోడ్ 'మన్‌కీ బాత్' కార్యక్రమం



**పలమనేరు మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 126వ ఎపిసోడ్ 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ దేశం ప్రగతిపథంలో ముందుకు సాగుతూ ప్రపంచ దేశాల మధ్య అగ్రస్థానాన్ని సాధిస్తోందని అన్నారు. దేశ అభివృద్ధి, రాష్ట్రాల పురోగతి, పౌరుల కృషి – ఇవన్నీ కలిసి భారతదేశాన్ని మరింత బలమైనదిగా, సమగ్ర అభివృద్ధి సాధించేలా చేస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అమర వీరుడు, బ్రిటిష్ పాలనను సవాలు చేసి ఉరికి ఎక్కిన మహానేత శ్రీ భగత్ సింగ్ జయంతిని జ్ఞాపకం చేసుకున్నారు. ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తి తరతరాలకు స్ఫూర్తిదాయకమని శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా ప్రముఖ గాయని లతా మంగేష్కర్ జయంతిని స్మరించి, ఆమె సేవలకు వందనాలు అర్పించారు. కార్యక్రమంలో మా దేశం, మా రాష్ట్రాల అభివృద్ధి గురించి, ప్రపంచస్థాయిలో భారతదేశం సాధిస్తున్న స్థానం గురించి చర్చించబడింది. ఈ కార్యక్రమంలో ఎం.టి.ఆర్.ప్రసాద్, తాతయ్య, ఆంజనేయులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## జనసేన ఆత్మీయ సమావేశం

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండల కేంద్రం లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎస్ఆర్ పురం మండలం జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీడి నెల్లూరు జనసేన ఇన్చార్జి పొన్న



యుగంధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు 23 గ్రామపంచాయతీలలో పార్టీని విస్తరింప చేయాలని అదేవిధంగా రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జనసేన నాయకులకు తెలియ జేశారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి జన సైనికుడు కష్టపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, పుల్లూరు సర్పంచి పవన్ ఉపాధ్యక్షులు చందు, చార్లెస్, శ్రీనివాసులు, ప్రధాన కార్య దర్శులు సాయి, సాయికుమార్, అవినాష్, సురేష్, విజయ్, మహిళా నాయకురాలు సుబ్బలక్ష్మి 23 గ్రామపంచాయతీల జనసేన నాయకులు పాల్గొన్నారు.

# గాండ్లతెలికుల అంతర్ముఖ సమావేశం




**పలమనేరు మేజర్ న్యూస్** తిరుపతిలోని ఎన్జీవో హెూం ప్రాంగణంలో అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజిటియు-పిఎస్ఎస్ ) ఆధ్వర్యంలో ఒక విశిష్ట అంతర్ముఖ సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్,ముఖ్యఅతిథులుగా హాజరై, సంఘ సభ్యులకు చైతన్యం కలిగించే సందేశాలను అందించారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల నుండి గాండ్ల కులానికి చెందిన అనేకమంది ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్లు,యువత, పెద్దలు పాల్గొన్నారు.గాండ్ల కులానికి జరుగుతున్న అపేక్ష, వివక్షలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, తక్షణమే కార్పొరేషన్ కమిటీ ఏర్పాటు చేయడం ముఖ్య ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. కుల అభివృద్ధి కొరకు ఐక్యత చైతన్యం చొరవ అవసరమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా గాండ్ల కుల సోదరులందరిని చైతన్యవంతం చేయడానికి ఆత్మగౌరవ సదస్సుల నిర్వహణకు సంస్థ కార్యాచరణ రూపొందించనుంది. మొదటి ఆత్మగౌరవ సదస్సును తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో నిర్వహించనుంది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు: పేర్ల పద్మాకర్,బద్రి సత్యనారాయణ,శోలింగర్ గిరి(శ్రీనివాస్)బాబు,మురళి మనోజ్,దేవరకొండ భాస్కర్ చెరుకుపల్లి ఈశ్వరయ్య,చెంచు కృష్ణయ్య,రెడ్డి శేఖర్ బాలనారాయణస్వామి,సుధీర్, ఆనందబాబు,పచ్చార్ల సుధాకర్,దేవసుబ్రహ్మణ్యం,మధు, లెజెండ్, రామచంద్రరెడ్డి, రమేష్, గాండ్ల కన్నయ్య, అశోక్, రుద్రగోపి, వెంకటయ్య, చంద్రశేఖర్, ఉదయ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.